నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 6 డిసెంబర్ 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు : 8

WEDNESDAY, DECEMBER 6, 2023 | | PAGES


- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 'మిచౌంగ్' ప్రభావం
- కొనసాగుతున్న రెడ్అలర్ట్
- పత్తి, మిర్చి, వరి పంటలకు తీవ్రనష్టం
- మరో రెండ్రోజులు వర్షాలకు చాన్స్
- ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో విద్యాసంస్థలకు నేడూ సెలవు
- అత్యవసర సేవలకు కాల్సెంటర్ల ఏర్పాటు



అన్నపురెడ్డిపల్లి : ఈదురుగాలులకు నేలవాలిన మిరప పంట

# రోజంతా వాన

## జనం హైరానా





ఖమ్మంలో వర్షంతో నిర్మానుషంగా మారిన జడ్పీసెంటర్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోజంతా వాన పడింది. మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళ వారం రాత్రి వరకు ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు భయాందోళన చెందుతున్నారు. చేతికందివచ్చిన పత్తి, మిర్చి, వరి పంటలకు నష్టం వాటిల్లకుండా కాపాడుకునేందుకు పరుగులు పెడుతున్నారు. చేలల్లో ఏరకుండా ఉన్న పత్తి, మిర్చి పంటలు పూర్తిగా తడిసిపోయాయి. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి ధాన్యంపై టార్పాలిన్లు కప్పి దెబ్బతినకుండా చూస్తున్నారు. వాటి చుట్టూ ఎప్పటికప్పుడు నీరు నిలువకుండా చేస్తున్నారు. వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలు, చేలను వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగం ఆదేశించింది. వానముసురుకు ఈదురుగాలులు తోడుకావడంతో వృద్ధులు, చిన్నారులు అవస్థపడుతున్నారు. ఇప్పటికే రెడ్అలర్ట్ కొనసాగుతుండగా.. మరో రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ ప్రకటించింది. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రెండు జిల్లాల కలెక్టర్లు వీపీ గౌతమ్, డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. బుధవారం సైతం ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.

- ఖమ్మం, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ *భద్రాద్రి కొత్తగూడెం (నమస్తే తెలంగాణ)*

దుమ్ముగూడెం : ధాన్యం రాశులపై కప్పిన పరదాలు

లోపలి పేజీల్లో..



ఖమ్మం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమును పరిశీలిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

## అప్రమత్తంగా ఉండాలి

వర్షాల సహాయక చర్యలపై ముందస్తు చర్యలు చేపట్టాలి
అధికారుల టెలీ కాన్ఫరెన్స్లో భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక
ఖమ్మంలో కంట్రోల్ రూమును పరిశీలించిన కలెక్టర్ గౌతమ్

8వ పేజీలో

### కలెక్టరేట్లో హెల్ప్లైన్ నంబర్లు

**ఖమ్మం జిల్లా:**
**1077, 9063211298**

**భద్రాద్రి జిల్లా:**
**08744-241950, 9392919750, 08743-232444**

## పరిపాలనలో వేగం పెంచాలి

- ఎన్నికల కోడ్ ముగిసినందున పనులు వేగిరం చేయాలి
- పెండింగ్ ఫైళ్ల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి
- అధికారుల సమావేశంలో భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక

8వ పేజీలో



భద్రాద్రి కొత్తగూడెం : అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల